

పసిడిపురి.. ఆధ్యాత్మికసిరి

- తాళ్లపాక అన్నమాచార్యులు దర్శించిన చెన్నకేశవ ఆలయం ఇక్కడిదే
- ప్రొద్దుటూరుకే తలమానికం వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయం
- వ్యాపార, వాణిజ్యంలో రెండో ముంబయిగా ప్రసిద్ధి

ప్రొద్దుటూరు: శ్రీరాముడు రావణుడిని సంహరించిన తర్వాత బ్రహ్మహత్యాపాతకం నుంచి విముక్తి పొందేందుకు పెన్నానది తీరం వద్ద ఇసుకతో శివలింగాన్ని తయారు చేసి ప్రతిష్టించాడు. పొద్దు పొడవక ముందే శ్రీరాముడు శివలింగాన్ని ప్రతిష్టించడంతో ఈ ఊరికి ప్రొద్దుటూరు అని పేరు వచ్చిందని ప్రతీతి. ప్రొద్దుటూరును పసిడి పురి, ప్రభాత పురి అని కూడా పిలుస్తారు.


ప్రసిద్ధ ఆలయాలు



- రామేశ్వరంలోని ముక్తిరామలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రీకృష్ణదేవరాయలు ఐదు అంతస్తుల గోపురాన్ని నిర్మించినట్లు శాసనాల ద్వారా తెలుస్తోంది.
- మహాలక్ష్మీ సమేత చెన్నకేశవస్వామి ఆలయాన్ని తొలి తెలుగు వాగ్గేయకారుడు తాళ్లపాక అన్నమాచార్యులు దర్శించుకున్నట్లు చారిత్రక ఆధారాల ద్వారా తెలుస్తోంది. ఆయన చెన్నకేశవునిపై సంకీర్తనలు రాశారు.
- అగస్త్యేశ్వరస్వామి ఆలయాన్ని నందిచోళుడు నిర్మించాడు. సాళువ నరసనాయకుడు అభివృద్ధి చేశాడు. సరస్వతీపుత్ర పుట్టపర్తి నారాయణాచార్యులు ఈ ఆలయంలో శివతాండవ కావ్యాన్ని రచించారు.
- 1890లో శ్రీవాసవి కన్యకాపరమేశ్వరిదేవి ఆలయాన్ని ఆర్యవైశ్యుడు కామిశెట్టి కొండయ్య నిర్మించారు. 1929లో మహాత్మా గాంధీ అమ్మవారిని దర్శించుకున్నారు. మైసూరు తర్వాత ఇక్కడ దసరా ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతాయి.
- బంగారంగళ్ల వీధిలో ఉన్న షాహుసేన్‌వలీ దర్గా ఎంతో ప్రసిద్ధి పొందింది.

ప్రొద్దుటూరు ప్రత్యేకతలు

ప్రొద్దుటూరు వాణిజ్య కేంద్రంగా పేరు పొందింది. బంగారు వ్యాపారం, వస్త్ర వ్యాపారం, నూనె మిల్లులు, కాటన్ మిల్లులు, రైస్ మిల్లులు, ఇటుకల ఫ్యాక్టరీలు, మంచాల ఫ్యాక్టరీలు, చేనేత పరిశ్రమలు ఎక్కువగా ఉన్నాయి.





- ✔ వస్త్రవ్యాపారం, బంగారు వ్యాపారం, స్వర్ణ కార్మికులు ఎక్కువగా ఉన్నారు. చేనేత కార్మికులు కూడా ఎక్కువ సంఖ్యలో ఉన్నారు.
- ✔ బ్రిటీషు కాలం నుండి రాయలసీమలోనే ధనవంతమైన పట్టణంగా ప్రొద్దుటూరు వెలుగొందుతోంది. తెలుగు సినీ పరిశ్రమకు పెట్టుబడి సమకూర్చే ఫైనాన్షియర్లు పలువురు ఇక్కడ ఉన్నారు.
- ✔ 1915లో ప్రొద్దుటూరు మున్సిపాలిటీ ఏర్పడింది. స్పెషల్ గ్రేడ్ ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో రెగ్యులర్, ఔట్‌సోర్సింగ్ కార్మికులు దాదాపు 500 మంది పనిచేస్తున్నారు.
- ✔ ప్రొద్దుటూరు నియోజకవర్గంలో వైఎస్సార్ ఇంజినీరింగ్ కాలేజ్ ఆఫ్ యోగివేమన యూనివర్సిటీ, శ్రీవెంకటేశ్వర పశువైద్య కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలతోపాటు మూడు ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలలు ఉన్నాయి. 300 పడకల జిల్లా ప్రభుత్వాస్పత్రి, ఎస్‌సీఎస్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల ఉన్నాయి.

నియోజకవర్గ స్వరూపం

ప్రొద్దుటూరు నియోజకవర్గం పరిధిలో ప్రొద్దుటూరు మున్సిపాలిటీతోపాటు ప్రొద్దుటూరు మండలం. రాజుపాళెం మండలాలు కలిసి ఉన్నాయి. పట్టణంలో 41వార్డులు, ప్రొద్దుటూరు, రాజుపాళెం మండలాల్లో 30 గ్రామ పంచాయతీలు ఉన్నాయి.

- నియోజకవర్గంలో 93,092 గృహాలు ఉన్నాయి. ప్రొద్దుటూరు నియోజకవర్గ జనాభా 2,91,851
- ప్రొద్దుటూరు నియోజకవర్గానికి సంబంధించి ఇప్పటి వరకు 16 మార్లు సాధారణ ఎన్నికలు జరిగాయి. ఇందులో నంద్యాల వరదరాజులరెడ్డి తొలి మారు 1985లో టీడీపీ నుంచి, మరో నాలుగు మార్లు వరుసగా కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2009 ఎన్నికలో మల్లేల లింగారెడ్డి చేతిలో ఓటమి పాలైన నంద్యాల వరదరాజులరెడ్డి ఇప్పటి వరకు తిరిగి ఎన్నిక కాలేదు. 2014, 2019 ఎన్నికల్లో వరుసగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి ఎన్నికయ్యారు. 2019 ఎన్నికల్లో 43వేలకుపైగా ఓట్ల మెజారిటీ సాధించి నియోజకవర్గ చరిత్రలో రాచమల్లు శివప్రసాదరెడ్డి రికార్డు సృష్టించారు.

ఎన్నికైన ఎమ్మెల్యేలు

1952: కందుల బాలనారాయణరెడ్డి (కాంగ్రెస్)
1955: కందుల బాలనారాయణరెడ్డి (కాంగ్రెస్)
1957: రామిరెడ్డి చంద్ర ఓబుళరెడ్డి (ఇండిపెండెంట్)
1962: పాణ్యం యర్రమునిరెడ్డి (ఇండిపెండెంట్)
1967: ఆర్.రామసుబ్బారెడ్డి (కాంగ్రెస్)
1972: కొప్పరపు సుబ్బారావు (కాంగ్రెస్)
1978: రామిరెడ్డి చంద్ర ఓబుళరెడ్డి (కాంగ్రెస్)
1983: ఎంవీ రమణారెడ్డి (టీడీపీ)
1985: నంద్యాల వరదరాజులరెడ్డి (టీడీపీ)
1989: నంద్యాల వరదరాజులరెడ్డి (కాంగ్రెస్)
1994: నంద్యాల వరదరాజులరెడ్డి (కాంగ్రెస్)
1999: నంద్యాల వరదరాజులరెడ్డి (కాంగ్రెస్)
2004: నంద్యాల వరదరాజులరెడ్డి (కాంగ్రెస్)
2009: మల్లేల లింగారెడ్డి (టీడీపీ)
2014: రాచమల్లు శివప్రసాదరెడ్డి (వైఎస్సార్‌సీపీ)
2019: రాచమల్లు శివప్రసాదరెడ్డి (వైఎస్సార్‌సీపీ)

వివిధ పథకాల లబ్ధి వివరాలు

పథకం	లబ్ధిదారులు	లబ్ధి(రూ.కోట్లలో)
జగనన్న అమ్మ ఒడి	30,589	126.19
జగనన్న వసతి దీవెన	19,426	22.68
వైఎస్సార్ రైతు భరోసా	19,736	95.34
వైఎస్సార్ సున్నా వడ్డీ రుణాలు	7,078	1.98
వైఎస్సార్ ఉచిత పంటల బీమా	5,879	31.58
ఇన్‌పుట్ సబ్సిడీ	13,530	25.89
మత్స్యకార భరోసా	2	0.01
డ్వాక్రా సంఘాలకు సున్నా వడ్డీ	53,233	23.22
వైఎస్సార్ చేయూత	16,963	86.88
వైఎస్సార్ ఆసరా	39,633	110.52
వైఎస్సార్ బీమా	654	9.76
కాపు నేస్తం	474	1.59
వైఎస్సార్ నేతన్న నేస్తం	2529	21.53
జగనన్న చేదోడు	2,832	6.49
వైఎస్సార్ వాహన మిత్ర	2,029	5.31
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	6,969	5.24
స్పెషల్ కోవిడ్ అసిస్టెంట్స్	65,548	6.55
కల్యాణమస్తు, షాదీతోఫా	101	0.80
ఇళ్ల నిర్మాణం	11,167	86.99
జగనన్న తోడు (వడ్డీ)	6,174	0.28
నాన్ డీబీటీ పథకాల ద్వారా లబ్ధి		
జగనన్న తోడు (రుణాలు)	11,836	22.04
జగనన్న గోరుముద్ద	13,653	13.53
వైఎస్సార్ సంపూర్ణ పోషణ	6,359	11.91
జగనన్న విద్యాకానుక	13,725	9.75
ఇళ్ల స్థలాల కోసం భూ సేకరణ	21,152	450.60
విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ	1702	11.94
పీడీఎస్ రైస్	73,804	161.22

వైఎస్సార్ పెన్షన్ కానుక, డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, వైఎస్సార్ ఈబీసీ నేస్తం, జగనన్న విద్యా దీవెన పథకాల ద్వారా కోట్లాది రూపాయల లబ్ధి జరిగింది.

ఓటర్ల వివరాలు



నియోజవర్గంలో ప్రస్తుత ఓటర్లు: 2,47,365
పురుషులు: 1,19,695
స్త్రీలు: 1,27,622
ఇతరులు: 48

నియోజకవర్గ సమాచారం



సచివాలయాలు : 82
రైతు భరోసా కేంద్రాలు : 28
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు : 3
పట్టణ ఆరోగ్య కేంద్రాలు : 6
ప్రభుత్వ పాఠశాలలు : 140



నేటి నుంచి ఉచిత క్రికెట్ కోచింగ్

ప్రొద్దుటూరు కల్చరల్: స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ మైదానంలోని యూత్ క్రికెట్‌క్లబ్ నెట్స్‌లో శుక్రవారం నుంచి ఉచిత సమ్మర్ కోచింగ్ క్యాంప్ నిర్వహించనున్నట్లు వైసీసీ అధ్యక్షుడు మార్తల సుధాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రోజూ ఉదయం 6 నుంచి 8 గంటల వరకు, సాయంత్రం 4గంటల నుంచి 6 గంటల వరకు శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు. ఫిట్‌నెస్, బ్యాటింగ్, బోలింగ్, క్యాచ్‌లు ఎలా పట్టాలని తదితర వాటిలో శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు.

28న చౌడేశ్వరి ఆర్ట్స్ వార్షికోత్సవాలు

ప్రొద్దుటూరు కల్చరల్: స్థానిక వసంతపేటలోని కోదండరామస్వామి కల్యాణ మండపంలో ఆదివారం సాయంత్రం 5 గంటలకు శ్రీ చౌడేశ్వరి ఆర్ట్స్ అసోసియేషన్ 9వ వార్షికోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లు అసోసియేషన్ వ్యవస్థాపకుడు కంభం పాములేటి ఒక ప్రకటనలో తెలిపారు. పల్లేటి కులశేఖర్‌కు సాహిత్య కళారత్న అవార్డు, అవధాని డాక్టర్ నరాలరామారెడ్డికి అవధాన కళారత్న అవార్డు, సాదు గోపాలకృష్ణకు సేవా కళారత్న అవార్డు, చదువుల బాబుకు బాల సాహితీ కళారత్న అవార్డు అందిస్తామన్నారు. సాహితీ అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

35 మంది అభ్యర్థులు నామినేషన్లు

ప్రొద్దుటూరు : ప్రొద్దుటూరు అసెంబ్లీ స్థానానికి సంబంధించి మొత్తం 35 మంది అభ్యర్థులు 45 నామినేషన్లు సమర్పించారని ఈఆర్‌ఓ కౌసర్ బాను తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి, టీడీపీ అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్ పూల మహమ్మద్ నజీర్‌తోపాటు ఇతర పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు కలిపి మొత్తం 45 నామినేషన్లు దాఖలు చేశారు.

కమనీయంగా సీతారాముల కల్యాణం

రాజుపాళెం : మండల పరిధి కొర్రపాడు గ్రామంలోని బీసీ కాలనీలో ఉన్న రామాలయంలో గురువారం సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. పెద్ద సంఖ్యలో మహిళలు, భక్తులు వచ్చి కల్యాణాన్ని తిలకించారు. ఈ ఆలయాన్ని భక్తుల సహకారంతో దాదాపు రూ.40 లక్షలు వెచ్చించి పున:నిర్మాణం చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. దీంతో కల్యాణం, సాయంత్రం సీతారాముల గ్రామోత్సవం, కోలాటం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించినట్లు వారు తెలిపారు.

ఆలయంలో రాఘవేంద్రారెడ్డి ప్రత్యేక పూజలు

గ్రామంలోని రామాలయంలో గురువారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి అన్న కుమారుడు రాచమల్లు రాఘవేంద్రారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఆయనతోపాటు కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్‌రెడ్డి, పాతకోట బలరాంరెడ్డి, పాతకోట విజయ్‌రెడ్డికి నిర్వాహకులు శాలువా కప్పి పూలమాలలు వేసి సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు దొంతిరెడ్డి సూర్యనారాయణరెడ్డి, ముడియం సుబ్బారెడ్డి, కొండారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి, రామచంద్రారెడ్డి, సంజీవరాయుడు కమాల్ బాషా, శ్రీనివాసులు, విశ్వనాథరెడ్డి, భూపాల్‌రెడ్డి, వీరభద్రారెడ్డి, రామసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

20 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

పెద్దముడియం : మండలంలోని జంగాలపల్లె గ్రామంలో టీడీపీ నుంచి 20 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. సి.మాబువలి, మాబు షరీఫ్, మాబుబాషా, ఎస్.మాబువలి, హుస్సేన్‌బాషా, మాబు హుస్సేన్ తదితరులు ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చేరిన వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై పార్టీలో చేరామన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చవ్వా క్రిష్టారెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ పి.వి.రమణారెడ్డి, సుధాకర్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, గ్యాస్ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ సెక్రటరీగా దినేష్‌కుమార్



సురేష్‌బాబు నుంచి నియామక పత్రాలు అందుకుంటున్న దినేష్‌కుమార్

జమ్మలమడుగు : వైఎస్సార్‌సీపీ జిల్లా బీసీ సెల్ సెక్రటరీగా బత్తల లింగ దినేష్ కుమార్ యాదవ్‌ను ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు సురేష్‌బాబు నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆయనకు నియామక పత్రాలు అందజేశారు. ఈ నేపథ్యంలో గురువారం బత్తల లింగ దినేష్‌కుమార్ యాదవ్.. ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులందరూ మరోసారి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చేసేందుకు బాధ్యతగా కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, తన గెలుపు కోసం అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దుద్యాల రమేష్ సంజామల రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

జమ్మలమడుగు రూరల్ : త్వరలో జరగబోవు సార్వత్రిక ఎన్నికలను సజావుగా నిర్వహించాలని జమ్మలమడుగు నియోజకవర్గ ఎన్నికల సాధారణ పరిశీలకులు భానుదాస్ పలావే పేర్కొన్నారు. గురువారం జమ్మలమడుగుకు చేరుకున్న ఆయన ఆర్డీఓ కార్యాలయానికి వెళ్లి నామినేషన్ల ప్రక్రియ జరుగుతున్న విధానాన్ని రిటర్నింగ్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రిటర్నింగ్ అధికారికి సూచనలు, సలహాలు అందజేశారు. శాంతి భద్రతల పరిస్థితిపై జమ్మలమడుగు డివిజనల్ అధికారి అయిన యశ్వంత్‌ను అడిగి తెలుసుకున్నారు.

వీహెచ్‌పీఎస్ సదస్సు జయప్రదం చేయండి

ప్రొద్దుటూరు కల్చరల్ : కడప టీటీడీ కల్యాణ మండపంలో మే 2న ఉదయం 10 గంటలకు జరిగే వికలాంగుల హక్కుల పోరాట సమితి (వీహెచ్‌పీఎస్) కడప ఉమ్మడి పార్లమెంటరీ రాజకీయ సదస్సును జయప్రదం చేయాలని వీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అన్నం చిన్న సుబ్బయ్య యాదవ్ తెలిపారు. స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో గురువారం రాజకీయ సదస్సు కరపత్రాలను ఆల్ ఆఫ్ యూ దివ్యాంగుల సేవా సొసైటీ గౌరవాధ్యక్షుడు వై.చలపతిరావు, వీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అన్నం చిన్న సుబ్బయ్య యాదవ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ పార్టీలన్నీ దివ్యాంగుల సమస్యలను గుర్తించి వారి మేనిఫెస్టోలో పొందుపరచాలని తెలిపారు. రాజకీయ సదస్సుకు వీహెచ్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరవుతారని అన్నారు. అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎస్‌వీ సుబ్బారావు, బి.ఓబయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎం.వెంకటేష్ మాదిగ, యాడికి రమేష్ మాదిగ, ఖాదర్‌బాషా, రషీద్, బదిరుల సంఘం నాయకుడు రవి పాల్గొన్నారు.

మలేరియా నివారణకు సమష్టి కృషి

జమ్మలమడుగు : మలేరియా నివారణకు సమష్టి కృషి అవసరమని మలేరియా నివారణ అధికారి నారాయణరెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక సీఎస్ఐ క్యాంబెల్ ఆసుపత్రిలోని హేలెన్ నర్సింగ్ హోం విద్యార్థులతో మలేరియా నివారణ ర్యాలీని సూపరింటెండెంట్ ఆగస్టీన్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రత్యూష, అనిల్‌కుమార్, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో ర్యాలీ

ఎర్రగుంట్ల : ఎర్రగుంట్ల పట్టణంలోని మున్సిపల్, పీహెచ్‌సీ సిబ్బంది కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని మున్సిపల్ కమిషనర్ రామక్రిష్ణయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ మధుకుమార్, సబ్ యూనిట్ అధికారి లక్ష్మమ్మ, రవిశంకర్‌రాజు, సూపర్‌వైజర్లు, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

దోమల వ్యాప్తిని అరికడదాం

ప్రొద్దుటూరు క్రైం : దోమలు వృద్ధి చెందకుండా అరికట్టాలని డాక్టర్ శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. ప్రపంచ మలేరియా దినం సందర్భంగా సాయికుటీర్ రోడ్డులోని లేపాక్షి డిగ్రీ కాలేజీలో విద్యార్థులకు అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. డాక్టర్ హిమబిందు మాట్లాడుతూ దోమలు వృద్ధి చెందే ప్రదేశాలను గుర్తించి అవి వృద్ధి చెందకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అనంతరం వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్రారెడ్డి, సిర్డ్ సొసైటీ అధ్యక్షుడు ఎంవీ సుబ్బారెడ్డి, హెల్త్ సెక్రటరీలు, ఆశా వర్కర్లు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

కామనూరు పీహెచ్‌సీ పరిధిలో..

కామనూరు పీహెచ్‌సీ పరిధిలోని కామనూరు, గోపవరం, శ్రీనివాసపురం, లింగారెడ్డికొట్టాలలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ హనీఫ్‌బాబా మాట్లాడుతూ మలేరియా నివారణ దినోత్సవాన్ని ప్రతి ఏటా ఏప్రిల్ 25న జరుపుకొంటామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్, సబ్‌యూనిట్ అధికారి శ్రీనివాస్, సీహెచ్‌ఓ కృష్ణమ్మ, సూపర్‌వైజర్లు బీపీ వరప్రసాద్, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ని పార్టీలు ఏకమైనా.. జగన్ వెంటే జనం



పెద్దముడియం : జంగాలపల్లెలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



ఎర్రగుంట్ల : సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సతీమణి క్రాంతిప్రియారెడ్డి

పెద్దముడియం : ఎన్ని పార్టీలు ఏకమైనా, జనం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంటే ఉన్నారని జమ్మలమడుగు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన మండలంలోని జంగాలపల్లెలో వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడప గడపకు వెళ్లి చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించారు. మే 13న జరగబోయే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీ అభ్యర్థిగా వైఎస్ అవినాష్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో శ్రీనివాసులరెడ్డి, వంగల పెద్దవీరారెడ్డి, పాప వీరారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, చెంచురెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, జయరామిరెడ్డి, సి.రమణారెడ్డి, శంకర్ రెడ్డి, చాంద్ బాషా, ఉమాకాంత్‌రెడ్డి, బాల గోవిందరెడ్డి, శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మోసపూరిత హామీలతో మోసపోవద్దు

కొండాపురం : మూడు పార్టీలు జతకట్టి మీ ముందుకు ఎన్నికల ప్రచారంలో మోస పూరిత హామీలతో వస్తారని, ఎవరూ మోసపోవద్దని జమ్మలమడుగు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన మండలంలోని బి. కొట్టాలపల్లె, ఉప్పి కాయలపల్లె, బి.కొత్తపల్లె గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల నాయకుడు చింతారాజారెడ్డి, రాష్ట్ర కనీస వేతనాల సలహా కమిటీ చైర్మన్ ఓంటిద్దు రఘునాథరెడ్డి, స్థానిక నాయకులు గ్రామ సర్పంచ్ శివారెడ్డి, కె. శేఖర్‌రెడ్డి, పుల్లారెడ్డి, నాగిరెడ్డి, చిన్నన్న, మైలె కిట్టయ్య, ఉప మండలాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, కొండు వాసుదేవారెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, అల్లం సత్యం తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

ఎర్రగుంట్ల : ఎర్రగుంట్ల పట్టణంలోని 13, 14 వార్డులలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టరు ఎం.సుధీర్‌రెడ్డి సతీమణి క్రాంతిప్రియారెడ్డి ఆ వార్డు కౌన్సిలర్లు, పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టరు మూలె సుధీర్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డుల నాయకులు షాహిద్, మస్తాన్ వలితోపాటు కార్యకర్తలు, మైనార్టీలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించదండి

ముద్దనూరు : వైఎస్సార్‌సీపీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిలను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ముద్దనూరు మండల కేంద్రంలో ఎర్రగుంట్ల మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మునిరాజారెడ్డిలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

మరోసారి ఆదరించాలి

జమ్మలమడుగు రూరల్ (మైలవరం) : ప్రజల సంక్షేమం కోసం పాటుపడిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మరోసారి పట్టం కట్టాలని మైలవరం ఎంపీపీ చేరెడ్డి సావిత్రి, హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ బడిగించల విజయలక్ష్మీ పేర్కొన్నారు. గురువారం మైలవరం మండల పరిధిలోని పొన్నంపల్లె, గంగన్నపల్లె గ్రామాల్లో వారు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మహాలక్ష్మి, ఎంపీటీసీ రామసుబ్బారెడ్డి, చేనేత నాయకుడు బడిగించల చంద్రమౌళి, డాక్టర్ అగస్టీన్, చేరెడ్డి చెన్నకేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

‘దేవాంగుల బిడ్డను మున్సిపల్ చైర్మన్ చేస్తా’



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు : దేవాంగుల సామాజిక వర్గానికి చెందిన బిడ్డను త్వరలోనే మున్సిపల్ చైర్‌పర్సన్‌గా చేస్తానని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. స్థానిక దేవాంగ కల్యాణ మండపంలో గురువారం వార్షికోత్సవ సభను నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాంగులకు టీడీపీ అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి చేసిందేమీ లేదన్నారు. ఎంతో కాలంగా కులస్తులందరూ ఆయనను అభిమానించారన్నారు. దేవాంగులకు చెందిన విలువైన స్థలాన్ని తాము చొరవ తీసుకుని పరిష్కరించి వారికి అప్పగించామన్నారు. విద్యార్థుల స్కాలర్‌షిప్‌ల కోసం రూ.20 లక్షలు విరాళంగా ఇచ్చానన్నారు. ఏ ప్రభుత్వం ఇవ్వని విధంగా దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ రాగా నాగలక్ష్మి నరసింహారావును నియమించామని తెలిపారు. జగనన్న ప్రభుత్వంలో చేనేతలకు ఏటా రూ.24 వేలు చెల్లిస్తున్నారని అన్నారు. ఈ ఐదేళ్లలో నియోజకవర్గంలో అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాలను అందించామని, తాను వ్యక్తిగతంగా సహాయపడ్డానన్నారు. రూ.1000 కోట్లతో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని, మున్సిపల్ నిధులు రూ.120 కోట్లతో పట్టణాన్ని తీర్చిదిద్దామన్నారు. ప్రతి వీధిలో సిమెంటు రోడ్లు, డ్రైనేజీ కాలువలను నిర్మించామన్నారు. పెన్నానదిపై బ్రిడ్జి నిర్మాణం, నూతన కూరగాయల మార్కెట్ తమకే సాధ్యమైందన్నారు. ఎందుకు గత పాలకులకు ఈ ఆలోచన రాలేదని ఎమ్మెల్యే ప్రశ్నించారు. డ్వాక్రా రుణమాఫీ ద్వారా నియోజకవర్గానికి రూ.200 కోట్లు మంజూరైందన్నారు. అభివృద్ధి చేసి ఉంటేనే ప్రజలు తమను గెలిపించాలని కోరారు. నడవలేని వయసులో ఉన్న పెద్ద మనిషి వరదరాజులరెడ్డి నియోజకవర్గ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తాననడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పాతికేళ్లపాటు ఎమ్మెల్యేగా ఉన్న ఆయన అప్పుడు ఎంతుకు పరుగులు పెట్టించలేదన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్‌లు పిట్టా బాలాజీ, పోసా వరలక్ష్మి భాస్కర్, మాజీ కౌన్సిలర్ పిట్టా సుభద్రమ్మ, దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ రాగా నాగలక్ష్మి నరసింహారావు, దేవాంగ సంక్షేమ సంఘం పట్టణాధ్యక్షుడు వుట్టి నాగశయనం, కోశాధికారి కాటం రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి గిద్దలూరు ఈశ్వరయ్య, కల్యాణ మండపం శాశ్వత గౌరవాధ్యక్షుడు పుచ్చగింజల రంగరావు, ప్రధాన కార్యదర్శి మచ్చా వెంకటసుబ్బరాయుడు, టౌన్ బ్యాంకు డైరెక్టర్ గోదెన గంగాధర్, ఎంపీటీసీ బూసం రవి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ హయాంలోనే దొరసానిపల్లె అభివృద్ధి



ఓటర్లకు నమస్కరిస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు : వైఎస్సార్‌సీపీ హయాంలోనే దొరసానిపల్లె గ్రామ పంచాయతీ అభివృద్ధి జరిగిందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. దొరసానిపల్లె గ్రామంలో గురువారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి, ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి ఇంటింటా తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దొరసానిపల్లెలో సిమెంటు రోడ్లు, డ్రైనేజి కాలువలతోపాటు ఇతర సౌకర్యాలు కల్పించామన్నారు. అంతకు ముందు పాలకులు పంచాయతీ అభివృద్ధిని గాలికొదిలేశారని తెలిపారు. జగనన్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయని అన్నారు. మళ్లీ ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఆదరించాలని కోరారు. ఎంపీ అభ్యర్థిగా వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నామని, తమను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ అరవ మునివర ఈశ్వరమ్మ, పాతకోట బలరామిరెడ్డి, ఉండేల నారాయణరెడ్డి, మార్తల కృష్టారెడ్డి, ఎంపీటీసీ మేరి, పోలక మధుసూదన్‌రెడ్డి, చిన్నరెడ్డి, పునరుద్రారెడ్డి, మడక నాగభూషణం, నారే నారాయణ పాల్గొన్నారు.



అన్నదాతల నిలయం.. ఆధ్యాత్మిక క్షేత్రం

- మాండవ్య మహర్షి పేరుతో వెలసిన మైదుకూరుకు గండికోటతో అనుబంధం
- కాలజ్ఞాని పోతులూరు వీరబ్రహ్మం జీవ సమాధి నిష్ట పొందిన మఠం ఇక్కడిదే
- కేపీ ఉల్లి, మైదుకూరు రకం పసుపు ఇక్కడి నుంచే విదేశాలకు ఎగుమతి
- రాయలసీమకు తలమానికంగా మైదుకూరు పశువుల సంత
- 1972లో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి పెదనాన్న పెద్దనాగిరెడ్డి ఏకగ్రీవ ఎన్నిక
- రూ.489.15కోట్లతో అభివృద్ధి, రూ.1,746.18కోట్లతో సంక్షేమం

చాపాడు: మాండవ్య మహర్షి పేరుతో వెలసిన మైదుకూరుకు చారిత్రక గండికోట దుర్గంతో విడదీయలేని అనుబంధం ఉంది. వాణిజ్య పంటలకు ఆలవాలమైన మైదుకూరు అటు తెలుగుగంగ, ఇటు కేసీ కాలువ సాగునీటి ప్రాజెక్టులకు ముఖ్య కేంద్రంగా ఉంది. ఇక్కడి రైతు ఉద్యమాలకు దశాబ్దాల చరిత్ర ఉంది. 1952లో నియోజకవర్గం ఏర్పడింది. మేజర్ పంచాయతీగా ఉన్న మైదుకూరు 2012లో మున్సిపాలిటీగా మారింది. 2,54,030 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న మైదుకూరు నియోజకవర్గంలో ఐదు మండలాలు ఉన్నాయి. వీటిలో మైదుకూరు, బ్రహ్మంగారి మఠం మండలాలు బద్వేలు రెవెన్యూ డివిజన్‌లో, ఖాజీపేట మండలం కడప డివిజన్‌లో, చాపాడు, దువ్వూరు మండలాలు జమ్మలమడుగు డివిజన్ పరిధిలో ఉన్నాయి. ఒక నియోజకవర్గం మూడు డివిజన్ల పరిధిలో ఉండటం ప్రత్యేకత. దువ్వూరు మండలం కర్నూలు జిల్లా చాగలమర్రి వద్ద ముగుస్తుంది. మైదుకూరుకు తూర్పున, ఉత్తరాన నల్లమల అడవులు ఉన్నాయి. పశ్చిమాన కేసీ కెనాల్‌కు సాగునీరు అందించే కుందూనది, దక్షిణాన పెన్నానది నియోజకవర్గంతో ముడిపడి ఉంది. కేసీ కెనాల్, బ్రహ్మంసాగర్ కింద అన్ని రకాలైన పంటలు సాగవుతాయి. ప్రధానంగా వరి, పసుపు, ఉల్లి, కూరగాయల పంటలను ఇక్కడి రైతులు పండించటం ఆనవాయితీ.

రాజకీయ పోరు..



మైదుకూరు నియోజకవర్గంలో రెడ్డి- 51,267(24.67 శాతం), ఎస్సీ మాల- 21577 (10.39), ఎస్సీ మాదిగ 20,089 (9.67) కాపులు- 20588 (9.91), ముస్లీం మైనార్టీలు-20,059(9.66), బీసీలు-65,984(31.51శాతం), ఎస్టీ-3874(1.85), ఇతరులు-5,968 (2.85శాతం) ఓటర్లు ఉన్నారు. బీసీలలో అధికంగా యాదవులు-20,859(10.04) మంది ఓటర్లు ఉన్నారు. ఇప్పటి వరకూ రెడ్డి, ముస్లీం, ఎస్సీ, దళిత సామాజిక వర్గం మద్దతుతో ఎక్కువ సార్లు కాంగ్రెస్ పార్టీ, గత రెండు పర్యాయాలు వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు గెలిచారు. మైదుకూరు నియోజకవర్గ ఏర్పడినప్పటి నుంచి 2019 వరకూ జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇక్కడి ప్రజలు నాడు వైఎస్ రాజశేఖరరెడ్డి, నేడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతుగా నిలిచిన అభ్యర్థులనే గెలిపిస్తున్నారు. 1978 నుంచి 2019 వరకూ 1985, 1999 మినహా 2009 వరకూ, వైఎస్ మద్దతుదారుడైన డీఎల్ రవీంద్రారెడ్డిని గెలిపించగా, 2014, 2019లో వైఎస్ జగన్ మద్దతుతో ఎస్.రఘురామిరెడ్డిని గెలిపించారు. 14 సార్లు జరిగిన ఎన్నికల్లో రెడ్లే ప్రాతినిధ్యం వహించగా, ఆరు సార్లు డీఎల్ రవీంద్రారెడ్డి, 4 సార్లు ఎస్.రఘురామిరెడ్డి, 2 సార్లు రఘురామిరెడ్డి పెదనాన్న ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఇందులో 6 సార్లు వైఎస్, రెండు సార్లు వైఎస్ జగన్ మద్దతుదారులే గెలించారు. 1955 నుంచి ఏర్పడిన మైదుకూరు శాసనసభకు బొమ్ము రామారెడ్డి, బీసీ వర్గీయుడైన వి.చిదానందంలు ఇండిపెండెంటు అభ్యర్థులుగా పోటీ చేయగా రామారెడ్డి గెలుపొందారు. 1962లో పి.నారాయణరెడ్డి, పీఎల్‌రెడ్డిపై విజయం సాధించారు. 1967లో ప్రస్తుత ఎమ్మెల్యే రఘురామిరెడ్డి పెదనాన్న పెద్దనాగిరెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొందారు. 1972లో పెద్దనాగిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమయంలో ప్రస్తుత ఎమ్మెల్యే అప్పటికే యువ నాయకుడిగా ఉన్న రఘురామిరెడ్డి క్రియాశీలకంగా వ్యవహరించినట్లు పెద్దలు చెబుతారు. 1978లో డీఎల్ రవీంద్రారెడ్డి ఇండిపెండెంటుగా రఘురామిరెడ్డి తండ్రి చిన్ననాగిరెడ్డిపై విజయం సాధించారు. 1983లో డీఎల్ రవీంద్రారెడ్డిపై టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన రఘురామిరెడ్డి బంధువు పాలగిరి నారాయణరెడ్డి ఓటమి పాలయ్యారు. 1985లో జరిగిన ఉప ఎన్నికల్లో అప్పటి దాకా ప్రొద్దుటూరు సమితి అధ్యక్షుడిగా ఉన్న శెట్టిపల్లె రఘురామిరెడ్డి టీడీపీ నుంచి పోటీ చేసి డీఎల్‌పై గెలిచి తన తండ్రి ఓటమికి ప్రతీకారం తీర్చుకున్నారు. తర్వాత 1989లో డీఎల్ 33,358 మెజార్టీతో, 1994లో కేవలం 28 ఓట్లతో గెలిచారు. 1999లో రఘురామిరెడ్డి టీడీపీ నుంచి గెలవగా, 2004, 2009లో డీఎల్ గెలిచారు. టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరిన రఘురామిరెడ్డి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా, టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర్‌యాదవ్‌పై 12వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2019లో రెండో సారి వరుసగా 29,332 ఓట్ల మెజార్టీతో రఘురామిరెడ్డి ఘన విజయం సాధించారు.

నియోజకవర్గ ప్రత్యేకతలు..

- మైదుకూరులోని శ్రీ లక్ష్మీ మాధవరాయ స్వామి ఆలయంలో ఉన్న మూలవిరాట్ గండికోటలోని మాధవరాయ స్వామి ఆలయంలోనిది. శత్రు రాజుల దండయాత్ర సందర్భంగా బంధువర్గమున్న మైదుకూరుకు స్థానికులు మూలవిరాట్‌ను చేర్చినట్లు చారిత్రక ఆధారాలు ఉన్నాయి.



- నియోజకవర్గంలోని బ్రహ్మంగారిమఠం నోస్ట్రడామస్ లా భవిష్యత్తు సంగతులను చెప్పిన కాలజ్ఞాని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి జీవ సమాధి నిష్ట పొందిన ప్రదేశంగా దేశ వ్యాప్తంగా ప్రఖ్యాతి పొందింది. దేశ నలుమూలల నుంచి బ్రహ్మంగారిని దర్శించుకునేందుకు ఇక్కడికి భక్తులు వస్తుంటారు.
- మైదుకూరు కేంద్రంగా పండే కేపీ ఉల్లి ప్రపంచ దేశాలకు ఎగుమతి అయ్యే ప్రత్యేక ఉద్యాన పంటగా ప్రసిద్ధి చెందినది.



- రెండు తెలుగు రాష్ట్రాల్లో పండే పసుపు రకాల్లో మైదుకూరు రకం ఇతర దేశాలకు ఎగుమతి అవుతూ ఖ్యాతి పొందింది.
- వైఎస్సార్ కడప జిల్లాలో కర్నూలు - కడప(కేసీ) కాలువ ఆయకట్టు 92వేల ఎకరాలు ఉండగా ఇందులో మైదుకూరు నియోజకవర్గంలోనే 45వేల ఎకరాలు ఉంది. ఇందులో అధికంగా వరి ప్రధాన పంటగా సాగు అవుతుంది.
- రవాణా దృష్ట్యా మైదుకూరు రాయలసీమలో ముఖ్య కూడలి కేంద్రంగా ఉంది.
- మైదుకూరు మండలం వనిపెంటలో తయారయ్యే ఇత్తడి వస్తువులు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రసిద్ధి పొందాయి.
- మైదుకూరులో ప్రతి శనివారం పశువుల సంతలో రాయలసీమ నలుమూలలకు చెందిన రైతులు పశువుల విక్రయాలను నిర్వహిస్తారు.
- చాపాడు మండలం అల్లాడుపల్లెలో బ్రహ్మంగారిచే ప్రతిష్టించబడిన శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం కుందూనది ఒడ్డున వెలసి విరాజిల్లుతోంది.

2019-24 వరకూ మైదుకూరు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులు, నిధులు..

పేరు	పనుల సంఖ్య	నిధులు(రూ.కోట్లలో)
కేసీ కెనాల్ ఆయకట్టు రోడ్లు	25	10
కేసీ కెనాల్ పంట కాలువలు	75	5
తారురోడ్లు(బీటీరోడ్లు)	23	29.50
సిమెంటు రోడ్లు	5 మండలాల్లో	48
గ్రామ సచివాలయాలు	70	30.52
రైతు భరోసా కేంద్రాలు	72	17.23
విలేజ్ క్లినిక్‌లు	55	11.41
సబ్ స్టేషన్లు	3	9.40
సీహెచ్‌సీ, పీహెచ్‌సీల నిర్మాణం	2	5.30
మున్సిపాలిటీ భవనం	1	4
మైదుకూరు సంత నిర్మాణం	1	1.50
అగ్రికల్చర్ ల్యాబ్	1	0.80
డ్రైనేజీ	2	2
మహాగురుకులం, బి.మఠం	1	21
బ్రహ్మంసాగర్ లీకేజీ పనులు	--	49
ఆసుపత్రుల అభివృద్ధి	1	0.40
ఎస్సార్-1 పార్కు అభివృద్ధి	1	0.26
శ్మశానాల అభివృద్ధి	10	2
నాడు-నేడు పాఠశాలల అభివృద్ధి	197	53.80
జగనన్న కాలనీ ఇంటి పట్టాలు	2400 మందికి	144
జగనన్న ఇంటి నిర్మాణాలు	2400	43
మొత్తం		489.15 కోట్లు

వివిధ పథకాల లబ్ధి వివరాలు..

పథకం	లబ్ధిదారులు	లబ్ధి(రూ.కోట్లలో)
జగనన్న అమ్మఒడి	30130	130.42
జగనన్న వసతి దీవెన	18250	21.66
వైఎస్సార్ రైతు భరోసా	39436	193.56
సున్నా వడ్డీ పంట రుణాలు	11253	3.58
వైఎస్సార్ పంటల బీమా	22336	104.14
రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ	20017	25.90
మత్స్యకార భరోసా	1	--
సున్నా వడ్డీ(డ్వాక్రా)	55242	25.31
వైఎస్సార్ చేయూత	14216	77.97
వైఎస్సార్ ఆసరా	42600	126.80
వైఎస్సార్ బీమా	630	9.88
కాపు నేస్తం	1873	6.34
నేతన్న నేస్తం	1081	8.82
జగనన్న చేదోడు	2206	4.96
వైఎస్సార్ వాహన మిత్ర	1638	4.22
కరోనా పరిహారం	68720	6.87
వైఎస్సార్ ఆరోగ్య శ్రీ	14071	51.51
కళ్యాణ మస్తు, షాదీ తోఫా	76	0.66
పేదలందరికీ ఇళ్లు	6927	73.01
జగనన్న తోడు	5455	0.25
లబ్ధిదారులకు అందిన మొత్తం	180699	1412.08
నాన్ డీబీటీ పథకాల లబ్ధి..		
జగనన్న తోడు(రుణాలు)	7838	14.59
జగనన్న గోరుముద్ద	16299	16.15
వైఎస్సార్ సంపూర్ణ పోషణ	6411	12.01
జగనన్న విద్యా కానుక	16833	11.95
ఇళ్ల పట్టాలకు భూమి కొనుగోలు	8503	100.70
విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ	2066	13.50
పీడీఎస్ రైస్	75625	165.20
నాన్ డీబీటీ మొత్తం	133575	334.10
డీబీటీ+నాన్ డీబీటీ మొత్తం	314274	1746.18

వైఎస్సార్ పెన్షన్ కానుక, డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య శ్రీ, వైఎస్సార్ ఈబీసీ నేస్తం, జగనన్న విద్యా దీవెన పథకాల ద్వారా కోట్లాది రూపాయల లబ్ధి చేకూరింది.

ఓటర్ల వివరాలు



నియోజవర్గంలో ప్రస్తుత ఓటర్లు: **2,11,422**

పురుషులు: **1,03,898**

స్త్రీలు: **1,07,519**

ఇతరులు: **15**

నియోజకవర్గ సమాచారం

- సచివాలయాలు : 70
- రైతు భరోసా కేంద్రాలు : 72
- ఆర్బీకేల్లో వెటర్నరీ కేంద్రాలు : 20
- వెటర్నరీ ఆసుపత్రులు: 17
- విలేజ్/అర్బన్ హెల్త్ క్లినిక్‌లు : 55
- పీహెచ్‌సీలు: 11, సీహెచ్‌సీ : 1



దోమ పుట్టకూడదు- కుట్టకూడదు



బి.కోడూరులో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

బ్రహ్మంగారిమఠం: ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా గురువారం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. దోమ పుట్టకూడదు, కుట్టకూడదు, దోమకాటు వద్దు దోమతెరలు ముద్దు, మలేరియా వ్యాధిని నిర్మూలిద్దాం అని ర్యాలీలో ఆరోగ్య సిబ్బంది నినాదాలు చేశారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్‌వైజర్ పుష్పరాజ్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతి శుక్రవారం ప్రతి ఇంటిలో డ్రైడే పాటించాలన్నారు. మెడికల్ ఆఫీసర్ సంపత్‌కుమార్, వీఎల్ రమణమ్మ, హెల్త్ అసిస్టెంట్లు వెంకటసుబ్బయ్య, మాధవనాయుడు, ల్యాబ్ టెక్నీషియన్ రమణ, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

దోమల నివారణతో మలేరియా దూరం

బద్వేలు అర్బన్: దోమల నివారణతో మలేరియాను దూరం చేయవచ్చని, ఇందు కోసం ప్రతిఒక్కరూ దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన పెంచుకోవాలని వైద్యాధికారులు డాక్టర్ స్వర్ణలత, డాక్టర్ జె.వినయ్‌కుమార్ పేర్కొన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా గురువారం తొట్టిగారిపల్లి పీహెచ్‌సీ నుంచి వైద్య సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట ఆఫీసర్ బ్రహ్మజీ, సీహెచ్ఓ చంద్రావతి, హెల్త్ ఎడ్యుకేటర్ వెంగయ్య, సూపర్‌వైజర్ ప్రసాద్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మలేరియాపై అవగాహన

పోరుమామిళ్ల: ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా శుక్రవారం పోరుమామిళ్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సిబ్బంది పోరుమామిళ్లలో ర్యాలీ నిర్వహించి మలేరియాపై అవగాహన కల్పించారు. వైద్యాధికారులు మేరీ ఎలీషా, ఎస్‌కే కరిష్మా మాట్లాడుతూ మలేరియాను పూర్తి స్థాయిలో నిర్మూలించాలని లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించాలని, లార్వా దశలోనే దోమలను నిర్మూలించాలన్నారు. సీహెచ్ఓ నిర్మల, ఆరోగ్య విద్యాధికారి సాధు వెంకటేశ్వర్లు, మలేరియా సబ్ యూనిట్ అధికారి నరసింహారెడ్డి, ఎంపీహెచ్ఈఓ రఘురాములు, సూపర్‌వైజర్ నాగమ్మ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బి.కోడూరులో ర్యాలీ

బి.కోడూరు: ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా గురువారం మండల కేంద్రమైన బి.కోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ వినీత్‌కుమార్‌రాజు, డాక్టర్ ఉదయ్‌కిరణ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలీ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీహెచ్ఓ నాగమణి, హెల్త్ సూపర్‌వైజర్ జాన్‌విలియం, విజయలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వలంటీర్ల మూకుమ్మడి రాజీనామాలు



బ్రాహ్మణపల్లె సచివాలయంలో రాజీనామా పత్రాలను చూపుతున్న వలంటీర్లు

గోపవరం: మండలంలోని బ్రాహ్మణపల్లె సచివాలయం పరిధిలోని బ్రాహ్మణపల్లె, అడుసువారిపల్లె, సూరేపల్లె గ్రామాల్లో పనిచేస్తున్న 14 మంది వలంటీర్లు గురువారం స్వచ్ఛందంగా తమ పదవులకు రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శి మోషకు ఇవ్వగా.. ఆయన ఎంపీడీఓ రాధాకృష్ణన్‌కు అందజేశారు. వలంటీర్లు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

పోరుమామిళ్ల: పట్టణంలోని 2వ సచివాలయానికి చెందిన ఆరుగురు వలంటీర్లు శుక్రవారం రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా పత్రాలను అధికారులకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మండల వైస్ ప్రెసిడెంట్ సీఎం బాషాతో కలసి వైఎస్సార్‌సీపీ గెలుపునకు కృషి చేస్తామని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ మొదటి నుంచి వలంటీర్ వ్యవస్థపై కక్ష పెంచుకున్నారని మండిపడ్డారు.

నేటి నుంచి రామాలయ ప్రతిష్ట వేడుకలు

చాపాడు: మండల పరిధిలోని సోమాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయ విగ్రహ ప్రతిష్ట వేడుకలు శుక్రవారం నుంచి ఆదివారం ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం ఉదయం 7గంటల నుంచి గణపతి పూజ, గోపూజ, మాతృకాపూజనం, వాస్తు ప్రధాన కలశ స్థాపనలు, యంత్రార్చన, మూల మంత్ర జప, అర్చనలు నిర్వహించనున్నారు. సాయంత్రం 6గంటల నుంచి కోలాటం నృత్యం నిర్వహించనున్నారు. శనివారం ఉదయం 7గంటలకు పూజనం, యంత్రాభిషేకం, ప్రధాన హోమాలు, గ్రామోత్సవం, సాయంత్రం 5 గంటలకు ధాన్యాధివాసం, శయ్యాధివాసం, పుష్పాధివాసం, ఆధివాస హోమాలు, సాయంత్రం 6గంటలకు చెక్కభజన నిర్వహిస్తారు. ఆదివారం ఉదయం 6.45గంటలకు వృషభ లగ్న పుష్పారాంశములో ప్రతిష్టా మహోత్సవం, పూజలు, యంత్రార్చన, శిఖ, యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట, ధ్వజ ప్రతిష్ట, జ్వాలా దర్శనం జరుపనున్నారు.

అరటి పరిశోధన కేంద్రం సందర్శన

మైదుకూరు: మైదుకూరు మండలం వనిపెంట కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, ఉద్యాన విద్యార్థులు గురువారం పులివెందులలోని అరటి పరిశోధన కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పరిశోధనా కేంద్రం అధిపతి, శాస్త్రవేత్త సుశీల, శాస్త్రవేత్తలు సునీల్ కుమార్, రేష్మ, ఉద్యాన అధికారి రాఘవేంద్రరెడ్డి, సోలార్ పాలిడ్రైర్, చిప్స్, హనీ, డిప్పుడు బనానా గురించి విద్యార్థులకు వివరించారు. అరటి హస్తాల క్లీనింగ్, ఇంటిగ్రేటెడ్ ప్యాకింగ్, ప్రీ కూలింగ్, ఎగుమతి, కోల్డ్ స్టోరేజీ ఛాంబర్స్ గురించి తెలియజేశారు. అరటిలో వచ్చే తెగుళ్లు, సిగటోక తెగులు నివారణ చర్యల గురించి వివరించారు.

సంక్షేమ పథకాలతో ఆర్థిక భరోసా

ఎమ్మెల్యే డాక్టర్ సుధ



గుండంరాజుపల్లెలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధ

బద్వేలు అర్బన్: రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పాలన సాగిస్తూ అమలు చేసిన సంక్షేమ పథకాలతో పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక భరోసా లభించిందని ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండల పరిధిలోని అనంతరాజుపురం పంచాయతీలోని గుండంరాజుపల్లె, గుండంరాజుపల్లె ఎస్సీ, ఎస్టీకాలనీ, విజయరామాపురం గ్రామాల్లో ప్రజాదీవెన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం చేసిన మేలును ప్రజలకు వివరించి ఎంపీ అభ్యర్థి వైఎస్అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవరత్నాల ద్వారా పేదల ఆర్థిక స్థితిగతులను మార్చిన ఏకైక సీఎం జగనన్న మాత్రమే అని కొనియాడారు. నాడు–నేడు ద్వారా పాఠశాలల రూపురేఖలు మార్చి సాంకేతికతో కూడిన విద్యను అందిస్తున్నారని ప్రశంసించారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు పేదలకు ఏనాడు మంచి చేయలేదని, అందుకే నేడు పొత్తులతో ప్రజల ముందుకు వస్తున్నారని, ఆయన మాయమాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో కుడా చైర్మన్ గురుమోహన్, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు బి. రామసుబ్బారెడ్డి, పోలిరెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్‌రెడ్డి, మండల కన్వీనర్ మల్లేశ్వర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కుప్పాలరమణమ్మ, ఉప సర్పంచ్‌లు కుప్పాల రమణ, క్రిష్టారెడ్డి, రవికుమార్‌రెడ్డి, ప్రసాద్, వేణుగోపాలయాదవ్, స్థానిక నాయకులు నరసింహులు, చెన్నయ్య, మాచయ్య, రామసుబ్బయ్య, డీకాలకర్ణ, పోతులూరాయ్య, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి

పోరుమామిళ్ల: ముఖ్యమంత్రి జగనన్నతో రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, అందువల్ల ఆయనను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని పీఆర్ఆర్‌డీ రాష్ట్ర సలహాదారు నాగార్జునరెడ్డి కోరారు. గురువారం సాయంత్రం అక్కలరెడ్డిపల్లె పంచాయతీ వెంకటాపురంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు మోసపూరిత హామీలు నమ్మ వద్దన్నారు. ఇచ్చిన హామీలు 99 శాతం నెరవేర్చిన జగనన్నకే ఓటు వేయాలని అభ్యర్థించారు. ఎంపీ అభ్యర్థి అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో వైస్ ఎంపీపీ చెన్ను రాజశేఖర్, డాక్టర్ మార్కారెడ్డి, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గురయ్య, ఎంపీటీసీలు రవి, వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచులు డాక్టర్ మాబు, లక్కినేని ఓబయ్య, ఎస్సీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాబు, పార్టీ నాయకులు రామ్మోహన్‌రెడ్డి, రమణారెడ్డి, నారాయణరెడ్డి, చెంచిరెడ్డి, గంగరాజు, మాబు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయండి

అట్లూరు: కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఎన్నికల ప్రచార కార్యాక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ సుధ పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అట్లూరు మండల పరిధిలోని అట్లూరు క్రాస్‌రోడ్డు, రెడ్డిపల్లి గ్రామాలకు శుక్రవారం ఉదయం 7 గంటలకు వైఎస్ అవినాష్‌రెడ్డి రానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు.

నేడు ఇంటింటి ప్రచారం

గోపవరం: మండలంలోని బ్రాహ్మణపల్లె పంచాయతీ పరిధిలోని బొడ్డెచెర్ల, ఓబుల్‌రెడ్డినగర్, అడుసువారిపల్లె గ్రామాల్లో శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు వైఎస్సార్‌సీపీ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు గోపవరంమల్లికార్జునరెడ్డి తెలిపారు. ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ ప్రచారంలో పాల్గొంటారన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు విజయవంతం చేయాలని కోరారు.

జగనన్నను మళ్లీ గెలిపించుకుందాం



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎస్.అశోక్‌రెడ్డి

బ్రహ్మంగారిమఠం: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పాలన కొనసాగాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నను ఎన్నుకోవాలని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి తనయుడు శెట్టిపల్లె అశోక్‌రెడ్డి (బాబ్జీ) ఓటర్లను కోరారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా చౌదరవారిపల్లె పంచాయతీ, గొడ్లవీడు పంచాయతీలలోని పలు గ్రామాల్లో మండల పార్టీ అధ్యక్షుడు మేకల రత్నకుమార్‌యాదవ్, జెడ్పీటీసీ ఎం.రామగోవిందరెడ్డి, ఎంపీపీ వీరనారాయణరెడ్డిలతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థి రఘురామిరెడ్డిని, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిని మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. చౌదరవారిపల్లె పంచాయతీ సర్పంచ్ పెద్దిరెడ్డి చిన్న ఓబుల్‌రెడ్డి, లెక్కల నారాయణరెడ్డి, గుండాపురం రమణారెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు సుబ్బారెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు సి.నాగేశ్వర్‌రెడ్డి, కొండా వెంకటరామిరెడ్డి, మణ్యం శంకర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, సర్పంచ్ చెన్నకృష్ణారెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, సిద్దారెడ్డి, ఆలీవర్, జోగయ్య, మండలస్థాయి నాయకులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

వైభవంగా చెన్నకేశవస్వామి కల్యాణం

బద్వేలు అర్బన్: మున్సిపాలిటీ పరిధిలోని చెన్నంపల్లె గ్రామంలోని శ్రీదేవి, భూదేవి సమేత ఆదిచెన్నకేశవస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం అర్ధరాత్రి నిర్వహించిన స్వామివార్ల కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. స్వామి ఉత్సవ విగ్రహాలను సుందరంగా అలంకరించి శాస్త్రోక్తంగా కల్యాణం జరిపించారు. ఆలయ శాశ్వత ఉభయదారులు, మున్సిపల్ చైర్మన్ వాకమళ్ల రాజగోపాల్‌రెడ్డి సతీసమేతంగా స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అలాగే గురువారం మధ్యాహ్నం నుంచి నిర్వహించిన స్వామివార్ల రథోత్సవం కార్యక్రమం వైభవంగా జరిగింది. వేలాది మంది భక్తులు స్వామివారి రథాన్ని లాగి తమ భక్తిని చాటుకున్నారు. రథోత్సవం ముగిసిన అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు.

హోరాహోరీగా బండలాగుడు పోటీలు

ఆదిచెన్నకేశవస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ ఆవరణలో నిర్వహించిన బండలాగుడు పోటీలు హోరాహోరీగా సాగాయి. 4 టీంలు పాల్గొన్న ఈ పోటీల్లో మొదటి బహుమతిని మైదుకూరు మండలం పోతిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన మూలేప్రసాద్‌రెడ్డి వృషభాలు గెలుచుకున్నాయి.